## ఓటు హక్కుపై అవగాహనా ర్యాలీ

మాట్లాడుతున్న తహశీల్దార్ అనిల్ కుమార్

**ప్రజాశక్తి - ఆలమూరు**
తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్ శుక్రవారం ఆధ్వర్యంలో వివిధ శాఖల సిబ్బందితో ఓటు హక్కుపై ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ కి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోలేని వృద్ధులకు, వికలాంగులకు మొబైల్ టీం ల ద్వారా ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అటువంటి వారు ఉంటే బిఎల్ఓలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ సుబ్బరాజు, డిటి కె.విజయరేఖ, ఆర్ఐ జానకి రాఘవ, మండల సర్వేయర్ సందీప్ కుమార్, బిఎల్ఓలు, అంగన్వాడీలు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మూడో జాబితాలో ముగ్గురు

- ఒక పార్లమెంట్, రెండు అసెంబ్లీ స్థానాలకు టిడిపి అభ్యర్థుల ప్రకటన
- రాజమండ్రి ఎంపీ స్థానంపై కొనసాగుతున్న కూటమి కసరత్తు
- పి.గన్నవరం అసెంబ్లీ స్థానంపై వీడని ఉత్కంఠ

హరీష్ మాథూర్
అమలాపురం ఎంపీ అభ్యర్థి

అయితాబత్తుల ఆనందరావు
అమలాపురం ఎంఎల్ఎ అభ్యర్థి

వనమాడి వెంకటేశ్వరరావు
కాకినాడ సిటీ ఎంఎల్ఎ అభ్యర్థి

**ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి**
సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికీ కూటమి తమ అభ్యర్థుల ప్రకటనలో ఇంకా జాప్యం చేస్తూనే ఉంది. తాజాగా శుక్రవారం ఎట్టకేలకు మూడో జాబితా విడుదల చేసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అమలాపురం పార్లమెంట్ స్థానానికి గంటి హరీష్‌మాథూర్, కాకినాడ సిటీ అసెంబ్లీ స్థానానికి వనమాడి కొండబాబు, అమలాపురం అసెంబ్లీ స్థానానికి అయితాబత్తుల ఆనంద రావు పేర్లను ఖరారు చేసింది. అయితే రాజమహేంద్రవరం పార్లమెంట్, పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థులపై ఇంకా కూటమి నేతలు కసరత్తులు చేస్తూనే ఉన్నారు. అధికార పక్షం అభ్యర్థులు ఇప్పటికే ప్రచా రాలను ప్రారంభించారు. ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్న మయ్యారు. ప్రకటించిన స్థానాల్లో కూటమి అభ్యర్థుల సైతం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో పెండింగ్ ఉన్న స్థానాల్లో టికెట్లను ఆశిస్తున్న నేతల్లో ఆందోళన నెలకొంది. ఎవరికి సీటు దక్కు తుందనే ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. మిగిలిన స్థానాలను కూడా త్వరితగతిని ప్రకటించాలని టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు కోరుతున్నాయి.
కూటమి అభ్యర్థిగా లోక్ సభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి కుమారుడు గంటి హరీష్‌మాథూర్‌ను మరోసారి అమలాపురం ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ సీటుపై టిడిపి అధిష్టానం తీవ్ర కసరత్తులు చేసింది. ఉమ్మడి జిల్లాలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం కీలకంగా మారడంతో దీన్ని టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ స్థానానికి మాజీ ఎంపీ ఎజెవిబి.బుచ్చిమహేశ్వరావు కుమార్తె డాక్టర్ సత్యశ్రీ, ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ యాతాటి రమేష్‌బాబు పోటీపడ్డారు. వారి బలాలు, బలహీనతలను బేరీజు వేసిన టిడిపి అధినేత చంద్రబాబు చివరకు హరీష్‌మాథూర్‌కే మొగ్గుచూపారు. మరోవైపు అమలాపురం అసెంబ్లీ స్థానంపైనా అధినేత ఆచితూచి నిర్ణయం తీసుకున్నారు. సామాజిక సమీకరణలు, అర్థ, అంగబలం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఆనందరావుకు టికెట్‌ను ఖరారు చేశారు. ఈ స్థానాన్ని మాజీ ఎంఎల్ఎ చిల్లా జగదీశ్వరి, టిడిపి సీనియర్ లీడర్ పడమటి శ్యామ్‌కుమార్ తదితరులు ఆశిస్తూ వచ్చారు. జగదీశ్వరి పలు సందర్భాల్లో అమలాపురం నుంచి పోటీకి సిద్ధమంటూ ప్రకటించారు. అయినప్పటికీ చంద్రబాబు ఆనందరావుకే టిక్కెట్‌ను కేటాయించారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఉత్కంఠకు తెరపడింది. మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబుకే ఈ సీటు దక్కింది. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుణ్ణం చంద్రమౌళి ఈ టిక్కెట్టు కోసం గట్టి ప్రయత్నాలే చేసినా ఫలించలేదు. మరోవైపు బిజెపి కూడా ముమ్మర ప్రయత్నాలు చేసింది. పోతుల విశ్వం, గట్టి సత్యనారాయణ వంటి నాయకులు పలుమార్లు ముఖ్య నేతల వద్దకు వెళ్లి తమ నిర్ణయాలను చెప్పుకున్నారు. తాజాగా టిడిపి నుంచి కొండబాబుకు టికెట్ కేటాయించడంతో బిజెపి ఆశావహుల్లో అసంతృప్తి నెలకొంది. ఎన్నికల్లో కొండబాబుకి సహకరించేది లేదంటూ ఆ పార్టీ శ్రేణులు నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు టికెట్ ఆశించి భంగపడ్డ చంద్రమౌళి కూడా తీవ్ర నిరాశతో అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. పార్టీకి ఆర్థికంగా అనేక సహాయ, సహకారాలు అందజేసినా తనకు సరైన గుర్తింపు లేదని మదన పడుతున్నారు. రెబల్‌గా సిటీ నియోజకవర్గ నుంచి పోటీలో ఉండాలని అనుచరులు కోరుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

**మిగిలిన స్థానాల్లో ఉత్కంఠ**

మిగిలిన స్థానాల్లో అభ్యర్థులను ఇంకా ప్రకటించకపోవడంతో కూటమి ఆశావహుల్లో ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. రాజమహేంద్రవరం పార్లమెంటు స్థానం దాదాపుగా బిజెపికి ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచే అవకాశం ఉంది. అయితే అధికారికంగా దీనిపై ఇంకా ప్రకటన వెలువడలేదు. త్వరలోనే ఈ మేరకు ప్రకటన వచ్చే అవకాశం ఉంది. అలాగే పి.గన్నవరం అసెంబ్లీ స్థానం అభ్యర్థిపై ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. మహాసేన రాజేష్‌కు టికెట్ కేటాయించినప్పటికీ కొన్ని రాజకీయ పరిణామాలు చోటు చేసుకోవడంతో ఆయన పోటీ నుంచి వెనక్కి తగ్గినట్లు ప్రకటించారు. ఇదే స్థానాన్ని జనసేన నుంచి తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఉన్నతాధికారి గిడ్డి సత్యనారాయణ ఆశిస్తున్నారు. అందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మరోవైపు బిజెపి కూడా ఈ స్థానంపై పట్టుబడుతుతోంది. అమలాపురం ఎంపీ చింతా అనురాధ భర్త టిఎస్ఎన్.మూర్తి గతంలోనే బిజెపిలో చేరారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఆయన మాజీ ఐఆర్ఎస్ అధికారిగా ఉన్నారు. బిజెపి నుంచి ఆయన్ని బరిలో దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా టిడిపి మూడో జాబితా ప్రకటనతో జిల్లాలో ఎన్నికల సందడి మరింత ఊపు అందుకుంది. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు పోటాపోటీగా ప్రచార పర్వంలో ఉన్నారు. ఏ ఇద్దరు కలిసినా అభ్యర్థుల గెలుపు, ఓటమిలపైనే చర్చ జరుగుతోంది. ఎక్కడ చూసినా ఎన్నికల సమావేశాలు, సమాలోచనలు, ఎక్కడ విన్నా అభ్యర్థుల బలాబలాలు వంటి అంశాలనే మాట్లాడుకుంటున్నారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు

**ప్రజాశక్తి-అమలాపురం**
జిల్లాలో ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో సజావుగా నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా రిటర్నింగ్ అధికారులు ఆదేశించారు. సువిధ ద్వారా అందిన అనుమతులు సి విజిల్ యాప్ నుంచి అందిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించా లని ఆయన అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరె న్స్ నిర్వహించి సువిధ యాప్ అనుమతులు, సి విజిల్ యాప్ ద్వారా ప్రవర్తన నియమావళి, ఉల్లంఘనలపై అందుతున్న ఫిర్యాదులను, ఇవిఎంల ర్యాండమైజేషన్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ స్క్వాడ్ నిఘా చర్యలు, మద్యం డబ్బులు గిఫ్ట్ ఆర్టికల్స్ రవాణా, డబ్బులు సీజర్ వివరాలు, పోస్టల్ బ్యాలెట్ అమలు నిమిషాల పై జిల్లాల వారీగా సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ సువిధ ద్వారా అందిన అనుమతులు సి విజిల్ యాప్ నుండి అందిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఇవిఎంలు రాండమైజేషన్ పోలింగ్ సిబ్బంది శిక్షణలను నిర్వహించాలని ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఫామ్ -6 త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. సి విజిల్ సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో పరిష్కరించాలన్నారు. ఆరు సరిహద్దు చెక్పోస్టులలో గట్టిగా నిఘా ఉంచాలని సూచించారు. సీజర్ల నిర్వహణ నివేదికలను రోజువారీగా సమర్పించాలన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వారి సమన్వయంతో శాంతి భద్రతలను ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగావించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణకు సంబంధించి విధి విధానాలు త్వరలో తెలియజేస్తామని ఆ ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన అత్యవసర సేవల్లో ఉన్న 31 శాఖలకు సంబంధించి ఎన్నికల ప్రెస్ కవరేజ్లో నిమగ్నమయ్యే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు పోస్టల్ బ్యాలెట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులైన ఆర్‌డిఒలు జి.కేశవర్ధన్ రెడ్డి, ఎస్‌వివి.సత్యనారాయణ, ఎస్.సుధా సాగర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ డి.ఎల్లారావు, ఎస్‌డిసి మదన్‌మోహన్‌రావు, జెడ్‌పి సిఇఒ శ్రీరామ చంద్రమూర్తి, పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.ఝాన్సీరాణి, ఎన్నికల సూపరింటెండెంట్ టి.వైద్యనాథ శర్మ, ఎఒ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి-ఆత్రేయపురం**
అధికారులంతా మండలంలోని గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిడిఒ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. పేరవరం సర్పంచ్ గంటి విజయభారతి మాట్లాడుతూ గోదావరి జలాలు సక్రమంగా పంపిణీ చేయడం లేదని ఏ సమయంలో వస్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. దీనిపై సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవట్లేదన్నారు. నార్కెడిమిల్లి. సర్పంచ్ పాల నాగేశ్వరావు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు నాలుగో విడత రుణమాఫీ ఆసరా నేటికీ అందలేదని అధికారులు అడుగుతుంటే పొంతన లేని సమాధానం చెబుతున్నారని అన్నారు. ఎంపిడిఒ మాట్లాడుతూ అధికారులంతా ప్రజా ప్రతినిధులకు అందు బాటులో ఉంటూ గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు భాను సాయిబాబా, సర్పంచులు ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

పాల్గొన్న అధికారులు తదితరులు

## గణితం పరీక్షకు 651 మంది గైర్హాజరు

**ప్రజాశక్తి-ముమ్మిడివరం**
జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో భాగంగా మాథ్స్ పరీక్షకు 651 మంది గైర్హాజరు అయినట్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమల కుమారి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 112 కేంద్రాల్లో రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులు 19991 మందికి గాను శుక్రవారం 19340 మంది హాజరయ్యారన్నారు. అలాగే ముమ్మిడివరం మండలంలో రెగ్యులర్ మరియు ప్రయివేటు విద్యార్థులు 733 మందికి 723 మంది హాజరు కాగా పది మంది గైర్హాజరైనట్లు సంబంధిత విద్యాశాఖాధికారులు తెలిపారు. **మామిడికుదురు** మండల పరిధిలో ఆరు సెంటర్ లలో542మంది బాలురు, 524 మంది బాలికలు శుక్రవారం గణితం పరీక్ష రాశారని మండల విద్యాశాఖధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. 21 మంది బాలురు, 17 మంది బాలికలు మొత్తం 38మంది పరీక్షలు కు గైర్హాజరయ్యారని అన్నారు.

## 2వ వార్డులో గడపగడపకూ...

**ప్రజాశక్తి-రామచంద్రపురం**
పట్టణంలోని 2 వ వార్డు స్టీల్‌వెల్ పేటలో శుక్రవారం గడప..గడపకూ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.. ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలతో ప్రతి నెల అవ్వా, తాతకు ఇంటి వద్దనే తలుపు పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం దేశంలోనే వైసిపి ప్రభుత్వం అనిఅన్నారు. గడప..గడపకూ వెళ్లి అభివద్ధి పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ.. రాబోతున్న ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం దొమ్మలపాటి లాలి ప్రసాద్ సమక్షంలో టిడిపి, జనసేన నుంచి వచ్చిన పలువురికి పార్టీ కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ ఛైర్‌పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి శ్రీధర్, వైస్ ఛైర్‌పర్సన్ కోలమూరి శివాజీ, నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు, వివిధ వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డు నాయకులు బొమ్ము మోహన్ రావు , దొమ్మలపాటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న పిల్లి సూర్య ప్రకాష్

## యోగాపై పోలీసులకు అవగాహనా సదస్సు

**ప్రజాశక్తి-అమలాపురం**
స్వామి వివేకానంద యోగా ఆశ్రమం గురువు డాక్టర్ జిమ్ యోగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు అడిషనల్ ఎస్‌పి ఖాదర్ బాషా, ఎఆర్‌డి ఎస్‌పి విజయ సారధిల నేతత్వంలో శుక్రవారం పోలీసు సిబ్బందికి యోగా అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల మన ఒంట్లో ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. గ్యాస్టిక్, గుండెకి సంబంధించిన వ్యాధులు, బిపి, షుగర్ కీళ్లనొప్పులు వంటవి వ్యాధులు రానివ్వకుండా నేటి యువత యోగాతో పాటు ఆహార నియమాలు పాటించాలన్నారు. సదస్సులో పోలీస్ సిబ్బంది, యోగా విద్యార్థులు పాల్గొన్నారని యోగా గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు యోగా శ్రీనివాస్ అన్నారు.

యోగాసనాలు వేస్తున్న పోలీస్ సిబ్బంది

## వైసిపి శ్రేణులు ఐక్యంగా ఉండాలి

**ప్రజాశక్తి- మామిడికుదురు**
రాజోలు నియోజక వర్గంలో పార్టీ శ్రేణులు,కార్యకర్తలు అంతా ఐకమత్యంతోపని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శుక్రవారం కరవాక లో పార్టీ శ్రేణలతో సమావేశంఅయ్యారు గొల్లపల్లి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్ల సీఎం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి పక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వాలని సూచించారు. తాను పార్టీలకి అతీతంగా అనేక అభివృద్ధి పనులు చేశానని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యుడు మల్లాడి వడ్డి కాసులు బొలి సెట్టి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.


కరవాకలో పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న గొల్లపల్లి సూర్యావు

**వైసిపిలోకి చేరికలు**

రాజోలు మండలం పొన్నమం గ్రామంలో 50 మందికి పైగా టిడిపి నుండి మహిళలు, కార్యకర్తలు తిరిగి శుక్రవారం వైసిపిలో చేరారు. వీరికి రాజోలు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యరావు పార్టీ కండువాలు కప్పిన పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ రాజోలులో అభివద్ధి చేసింది తానే అని గుర్తు చేసారు.కార్యక్రమంలో వైసిపి నాయుకులు తెన్నెటి కిషోర్,స్టూడియో వర్మ పలువురు పాల్గోన్నారు.

## ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి: జెసి

**ప్రజాశక్తి-అమలాపురం**
రబీ ధాన్యం కొనుగోలు రైతు భరోసా కేంద్రాల వారీగా సన్నద్ధం కావాలి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ ఆదేశించారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ నందు 2023-24 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబం ధించిన కార్యకలాపాలు నిర్ణీత సమయంలో పూర్తి చేయుటకు వీలుగా జెసి పలు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం సేకరణ సజావుగా సాగేందుకు వీలుగా ప్రతి మండలంలో మండల స్థాయి మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీలో మండలానికి చెందిన అధికారులు తహశీల్దారు, మండల వ్యవసా యాధికారి, మండల పరిషద్ డెవలప్మెంట్ ఆఫీసర్, డిప్యూటీ తహశీల్దారు, అసిస్టెంట్ రిజిస్ట్రార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టరు సభ్యులుగా ఉంటూ మండలంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారని ఎప్పటికప్పుడు నివేదికలను జిల్లా కంట్రోల్ రూమ్ కు అందజేస్తారని తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభం కాబోయే ఈ రబీ 2023-24 ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమీక్ష సమావేశంలో రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులతో సభలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు పై స్పష్టమైన అవగాహన కల్పించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతుల బయో మెట్రిక్ ద్వారా జరుగుతుందని, జిపిఎస్ ఉన్న వెహికల్స్ మాత్రమే ధాన్యం రవాణాకు ఉపయోగించాలని, మండలంలో ప్రతి ఆర్‌బికెనందు మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని మండల స్థాయి కమిటీలకు దిశా నిర్దేశం చేశారు. జిఎల్‌టిలో ఏ ఇబ్బందులు తలెత్తినా సత్వర పరిష్కారం చూపాలని, తేమశాతం నిర్ధారణలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మిల్లులకు మధ్య తేడాలు రాకుండా చూడాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగమైన ఆర్బికే సిబ్బంది, తేమ నిర్ధారణ యంత్రాలు, నాణ్యతా ప్రమాణాల నిర్ధారణకు ఉపయోగించే పరికరాలు, గోనె సంచులు, హమా లీలను, ధాన్యం కొనుగోలు యంత్ర సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగమైన ఆర్బికే సిబ్బందికి తగిన శిక్షణను అందించాలని ఆదేశించారు.

## చల్లపల్లిలో 'మా బూత్ కమిటీ సిద్ధం'

**ప్రజాశక్తి-ఉప్పలగుప్తం**
చల్లపల్లిలో శుక్రవారం మేము సిద్ధం మా బూత్ కమిటీ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు సూచించారు.వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి వైసిపి గ్రామ కమిటీలు చేపట్టవలసిన కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వైసిపి మండల కార్యదర్శి పినిపే జయరాజు, ఎఎంసి వైస్ ఛైర్మన్ బడుగు మేరీ కుమారి, జెసిఎస్ మండల కన్వీనర్ కోటుం లోవరాజు,వైసిపి నాయకులు దంగేటి దొరబాబు,ఆంకాడి వీరబాబు,బీర బాలరాజు, చికురుమిల్లి సత్యనారాయణ, దాకారపు పండు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

## అక్రమ ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయాలి

### జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు బండారు సత్యానందరావు ఫిర్యాదు

**ప్రజాశక్తి-కొత్తపేట**
ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా కొత్తపేట నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో వైసిపి నాయకుల అధ్వర్యంలో పలు ర్యాంపులలోఅక్రమ ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు కొత్తపేట టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఫిర్యాదు చేశారు. కొత్తపేట మండలం మందపల్లి, రావులపాలెం మండలం ఊబలంక, గోపాలపురం, ఆలమూరు మండలం జొన్నాడ ఇసుక రీచ్లు నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా అధికారులు పర్యవేక్షణా లోపం కారణంగా అక్రమంగా మట్టి, బొండు మట్టి విచ్చలవిడిగా తవ్వకాలు, రవాణా జరుగుతోందని అన్నారు. ఇసుక తవ్వకాలు, రవాణా నిబంధనలను అతిక్రమించి జరుపుతున్నారని అన్నారు బొబ్బర్లంక బ్యారేజీ దగ్గరగా 500 మీటర్లు లోపులో అక్రమంగా ఇసుక, బొండు తవ్వకాలు జరుపుతున్నారని తెలిపారు. దీని వలన ధవళేశ్వరం బ్యారెజి మనుగడుకు ప్రమాదం వాటిల్లవచ్చున్నారు ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ అక్రమ మైనింగు కారణంగా రూ.కోట్లు అక్రమార్కులు పాలవుతోందని, అక్రమంగా దోచుకుంటున్న ఈ డబ్బును ఎన్నిలలో ఓటర్లను ప్రలోభ పరచడానికి వినియోగించే అవకాశం ఉందని, అక్రమార్కులుపై మీరు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ధర్నాల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామారావు, మాసాబత్తుల ఆనందరావు, యల్లమిల్లి జగన్మోహనరావు, తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి బాబీ, జంపన ఫణేంద్రవర్మ, బొక్కా కుమార్, దండు విజయ్,చిట్టిరెడ్డి బూసి విష్ణు,చింతా తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుచేస్తున్న బండారు సత్యానందరావు, తదితరులు

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పక్షోత్సవం

**ప్రజాశక్తి-మండపేట**
స్థానిక రావులపేట, గొల్లపుంత కాలనీల్లో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పక్షోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సింహాచలం, హెల్త్ సూపర్వైజర్ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాల్లో అందిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకపోషక విలువలున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ప్రభావతి, ఆయా దేవి, ఆశ కార్యకర్త రాజేశ్వరి కాలనీల మహిళలు పాల్గొన్నారు.


మండపేటలోజరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సింహాచలం

**పౌష్టికాహారం తీసుకోవాలి**

**ఉప్పలగుప్తం** గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులుగా జీవించాలని ఐసిడిఎస్ సిడిపిఒ విజయ సూచించారు. ఐసిడిఎస్ అమలాపురం ప్రాజెక్టులోని భీమనపల్లి సెక్టార్ గొల్లవిల్లి సచివాలయంలో శుక్రవారం పోషన్ అభియాన్ పోషక సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచి ఆరోగ్యం పోషక ఆహారం లోనే ఉంటుందన్నారు. గర్భిణిలు, బాలింతలు తీసుకునే ఆహారంలో పోషకాలు తప్పక ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పోషకాహార కిట్లను వారికి అందజేశారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, అంగన్ వాడి టీచర్లు ఎన్.ధనలక్ష్మి, ఎల్.సిరిలక్ష్మి, వి.అన్నపూర్ణ, అంగన్ వాడీ సహాయకులు పాల్గొన్నారు.

గొల్లవిల్లిలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమం

## 256 మందికి ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-రామచంద్రపురం**
కె.గంగవరం మండలం బట్లపాలిక గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో 256 మందిని పరీక్షించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ అలేఖ్య, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ కె .అరవింద్ ఫణి కుమార్, పేకేరు ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొని వైద్య సేవలు అందజేశారు.

ఆరోగ్య వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

### కార్టూ'నిజం'



# ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

ప్రజాశక్తి-అమలాపురం

వికలాంగులు/దివ్యాంగులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం క్రమబద్ధమైన ఓటర్ విద్య ఎన్నికల్లో భాగస్వామ్యం పేరిట నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా వికలాంగులతో స్వీప్ కార్యక్రమాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలపై అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన యొక్క ఓటుతో ప్రజాస్వామ్యాన్ని ప్రగతి బాటలో నడిపించా లన్నారు. దృఢమైన ప్రజాస్వామ్యానికి వికలాంగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మీ యొక్క ఓటే భవిష్యత్తును నిర్దేశి స్తుందని, మన ఓటే మనకు ఆయుధమన్నారు. భారతదేశ పౌరులమైన మనం ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రజాస్వామ్య నిష్పక్షపాత స్వేచ్ఛాయుత ప్రశాంత ఎన్నికల ప్రాధాన్యాన్ని నిలబెట్టాల న్నారు. మతం జాతి కులం వర్గం వంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు ను ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్య వంతులు కావాల న్నారు ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా నమోదవు తున్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటరు చైతన్య కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు లోక్ సభ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యంపై కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సెక్షమ్ యాప్ ద్వారా దివ్యాంగులు వారికి ఓటు వేసేందుకు పోలింగ్ రోజున అవసరమైన సౌకర్యాలు కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆ ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేపడతారన్నారు. అదేవిధంగా సి విజిల్ యాప్ ఎన్నికల కోడ్ ఉల్లం ఘనల పై ఫిర్యాదు చేసేందుకు వినియో గించుకోవాలన్నారు ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటును ఎన్నికల్లో వినియోగిస్తామని వికలాంగులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పీడీ శివశంకర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అధికార యంత్రాంగం ఏ ఒక్క ఓటును వదిలివేయకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టడం జరుగుతుందన్నారు. వికలాంగులు కొరకు హోం ఓటింగ్ ఎన్నికల సంఘం అందుబాటులో తెచ్చిందని అన్నారు మంచానికే పరిమితమైన దివ్యాంగులు ఈ యొక్క అవకా శాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. కృత్రిమ అవయవాలు, మూడు చక్రాల వాహనాలపై సంచరించే దివ్యాంగులు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును సద్విని యోగపరుచుకుని పలువురు ఓటర్లకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. జిల్లా స్వీప్ నోడల్ అధికారి మధుసూదనరావు మాట్లా డుతూ 2019 సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో 83 శాతం ఓటింగ్ నమోదు కాగా ఈ ఓటింగ్ శాతాన్ని మరింత పెంచే దిశగా ఎన్నికల సంఘం అవగాహనా కార్యక్రమాలను చేపట్టి ఓటర్లలో చైతన్యాన్ని తీసుకుని వస్తోంద న్నారు. ఓటు వేయడమే ముఖ్యమైన కర్తవ్యం గా ఓటు హక్కు ఉన్నవా రు భావించాలని సూచించారు. పలువురు వికలాంగుల పునరావాస సంస్థల ప్రతినిధులు ప్రసంగిస్తూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు తో పాటుగా వీల్ చైర్ను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని భావితరానికి దిక్సూచిగా నిలవాలన్నారు ఓటు హక్కు యువతరానికి ఒక ఆయుధ మని సన్మార్గంలో ఓటు వేయడం ద్వారా సుపరిపాలన అందుతుందన్నారు. చివరిగా వికలాంగులతో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన పెంపొందిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ జి.కేశవర్ధనరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బివి.రమణ మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహ ర్, డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర, ఎపిడి ఎంఎం.జిలాని తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహనా ర్యాలీలో పాల్గొన్న జెసి, వికలాంగులు

## నేరాలు ఘోరాలు

### ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి - కడియం

కడియం మండలం దుళ్ల గ్రామంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి కెవిఎస్.జి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్తంగా శుక్రవారం దాడులు చేశారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, అగ్రికల్చర్ ఇన్పుట్ అవుట్లెట్ ఎరువుల షాప్లో తనిఖీలు చేశామన్నారు. స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించలేదని, బిల్లులపై రైతుల సంతకాలు లేవని, స్టాక్ బోర్డు అప్డేట్ చేయలేదని తెలిపారు. ఈ మేరకు షాపు యజమానిపై 6ఎ కేసు నమోదు చేశామన్నారు. రూ.1,08,331 విలువ చేసే 3.5 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్ చేశామన్నారు. పురుగు మందుల అమ్మకాలను 21 రోజులపాటు నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాల నాయుడు, భార్గవ మహేష్, కడియం మండల వ్యవసాయ అధికారి ద్వారకా దేవి పాల్గొన్నారు.

గండేపల్లిలో గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

### గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - రాజానగరం, గండేపల్లి

గంజాయిని తరలిస్తున్న ఇద్దరు మహిళలు రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సిఐ కాశీవిశ్వనాథ్ తెలిపిన వివరాల మేరకు చింతపల్లి అటవీ ప్రాంతం నుంచి చెన్నయ్కు చెందిన ఇద్దరు మహిళలు జర్నీ ట్రాలీ బ్యాగ్లో గంజాయిని పెట్టుకుని బస్సులో ప్రయాణిస్తున్నారు. తూర్పు గోనుగుడెం జాతీయ రహదారి చెక్ పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇది గమనించి మహిళలు చెక్ పోస్టు సమీపంలో బస్సు దిగిపోయారు. గంజాయి ఉన్న ట్రాలీ బ్యాగ్లను తీసుకుని కంగారుగా వెళ్తున్నారు. గమనించిన పోలీసులు వారిని ఆపి తనిఖీ చేశారు. బ్యాగుల్లో 20 కేజీల గంజాయిని గుర్తించారు. దీని విలువ రూ.2.10లక్షలు ఉంటుందని తెలిపారు. వెంటనే వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.

గండేపల్లి మండలంలో గంజాయి కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జగ్గంపేట సిఐ లక్ష్మణరావు తెలిపారు. మర్రిపాక గ్రామానికి చెందిన కాపవరపు బాలాజీ, జగ్గంపేట గ్రామానికి చెందిన నైనపు సురేష్ బైకుపై 23 కేజీల గంజాయిని తీసుకుని వెళుతుండగా మురారి గ్రామంలో చెక్ పోస్ట్ వద్ద ఎస్ఐ నౌడు రామకష్ణ, పోలీస్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు.

### పోక్సో కేసు కొట్టివేత

ప్రజాశక్తి-కాకినాడ

బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎంవిఆర్. ఉపేంద్రపై నమోదు చేసిన పోక్సో కేసును కాకినాడ పోక్సో కోర్టు జిల్లా జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు కొట్టి వేస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. 2019లో పిఠాపురం టౌన్ ఎస్ఐ అబ్దుల్ నబీ ఉపేంద్రపై లైంగిక వేదింపుల ఆరోపణలపై కేసు నమోదు చేసారు. అసోసియేషన్ల ఒక క్రీడాకారిణిపై ఉపేంద్ర లైంగిక వేధింపులకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు చెయ్యడంతో కేసు నమోదు చేసారు. ఆరోపణలు రుజువు కానందున కేసును కొట్టివేస్తూ జడ్జి తీర్పునిచ్చారు,

### పోక్సో కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి గ్రామానికి చెందిన ఒక ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న ఐదేళ్ల బాలికపై ఆటో డ్రైవర్ లైంగిక చర్యకు పాల్పడడంతో పోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు గండేపల్లి ఎస్సై రామకష్ణ తెలిపారు. దిశ డిఎస్పి రామచంద్రరావు ఆధ్వర్యంలో సిఐ లక్ష్మణరావు కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

### 85 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎస్ఇబి అధికారులు ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాల్లో దాడులు నిర్వహించి 85 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని, పెద్ద ఎత్తున బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఎస్ఇబి సిఐ ఎల్.చిరంజీవి తెలిపిన వివరాలివి. ఏలేశ్వరంలో 35 లీటర్ల సారాతో పాటు అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 8 లిక్కర్ సీసాలను స్వాధీనం చేసుకుని తల్లీ కొడుకులపై కేసు నమోదు చేశామన్నారు. ప్రత్తిపాడు మండలం వేములంపాలెంలో 1400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నమన్నారు. మరో ప్రాంతంలో పెద్ద ఎత్తున బెల్లపు ఊట ధ్వంసం చేసి 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎం.ఆశాలత, వెంకన్న దొర, కృష్ణార్జున రావు, దొరబాబు, రాజు, వీరభద్రరావు ఉన్నారు.

### అద్దంకివారి లంకగ్రామ శివారులో 5 లీటర్ల సారా.

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

లంక గ్రామాలైన అద్దంకి వారి లంక గ్రామ శివారు లో శుక్రవారం ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు అంగర ఎస్ ఐ అందే పరదేశి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన మిరిమిల్లి శ్రీనును అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి ఐదు లీటర్ల నాటు సారాను స్వాదీనం చేసుకున్నామన్నారు. అలాగే 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి సారాకు ఉపయోగించే పాత్రలను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడు మిరిమిల్లి శ్రీనును ఆలమూరు జెఎఫ్సిఎం కోర్టులో హాజరుపర్చినట్టు ఎస్ఐ తెలిపారు.

నీటి అవసరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## ద్వారపూడిలో ప్రపంచ జల దినోత్సవం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ కార్యదర్శి గండి స్వామి ప్రసాద్ నీటి యొక్క ఆవశ్యకత, నీటి కొరత, నీరు సక్రమంగా ఉపయోగించకపోవడం వలన కలిగే అనర్థాలు నీటి కాలుష్యం మొదలైన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి వివరించారు. జీవరాశికి నీరు చాలా ముఖ్యమని అందువలన నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. నీటి యొక్క ఆవశ్యకత నీటి కొరత, నీరు సక్రమంగా ఉపయోగించకపోవడం వలన కలిగే అనర్థాలు నీటి కాలుష్యం మొదలైన అంశాలను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పలివెల రుద్ర, కంప్యూటర్ ఫ్యాకల్టీ సతీష్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా మండల మహిళా సమాఖ్య సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండల మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశం శుక్రవారం తూతూ మంత్రంగా నిర్వహించారు. మార్చి4న మండలంలోని 41 మహిళా సమాఖ్య సభ్యులు రామచంద్రపురం మహిళా సమాఖ్య అధ్యక్షులు నిబంధనలకు విరుద్ధంగా నిర్ణీత కాలం కంటే ఎక్కువగా అధ్యక్షులుగా కొనసాగుతున్నారని దీనిపై జిల్లా సమాఖ్య కు ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా సమాఖ్య జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన పాలకవర్గ సభ్యులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు రామచంద్రపురం ఎపిఎం కె.నాగేశ్వరరావు శుక్రవారం మండల మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. వాసంశెట్టి లావణ్య నిర్దేశ కాలం కంటే ఎక్కువ రోజులు పదవిలో కొనసాగడంతో పాటు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలోనూ మహిళా సమైక్య నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వాటిపై విచారణ చేపట్టాలని ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన సమావేశం ప్రాధాన్యత సంతరిం చుకుంది. అయితే ఈ సమాఖ్య సమావేశానికి కేవలం 28 మంది సభ్యులు రావడంతో పాటు తమకు సమాఖ్య అధ్యక్షులు లావణ్య ఎన్నిక కోసం ఎవరో చెప్పలేదని సాధారణంగా జరిగే సమావేశమని కార్యక్రమంలో పాల్గొన్నట్లు వివరించారు. దీంతో నూతన కమిటీ కోసం ఏర్పాటు చేసిన సమావేశం తూతు మంత్రంగా ముగిసిపోయింది. దీనిపై ఎబిఎన్ నాగేశ్వరరావు ను వివరణ కోరగా మహిళా సమాఖ్య సమావేశం వారే నిర్వహించుకోవాలని తాము సమావేశపు నోటీసులు అందజేశామన్నారు. అయితే నూతన కార్యవర్గం ఏర్పాటుకు తీర్మానం చేయకుండా సభ్యులు వెళ్లిపోయారన్నారు. సభ్యులు కూడా కేవలం 28 మంది హాజరయ్యారని వివరించారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాలుగేళ్లుగా కొనసాగటంపై పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

## చల్లపల్లిలో ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

చల్లపల్లి పంచాయతీ చింతలచెరువులో శుక్రవారం ఎస్.యానాం పిహెచ్సి ఆధ్వర్యం లో ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వ హించారు. శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ ఢిల్లీ ప్రసాద్, భార్గవ కుమార్, సుస్మిత, బి.లోవసుధ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎంపిడిఒ ప్రసాద్

శిబిరంలో అందుతున్న వైద్య సేవలను ఎంపిడిఒ కెవి.ప్రసాద్ పరిశీలించారు. ఆరోగ్య విస్తరణాధికారి విప్పర్తి వరప్రసాద్,పంచాయతీ కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావు, సూపర్ వైజర్ రాధాకష్ణ,పి హెచ్ సి సిబ్బంది మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్డియు వాహన దారులతో సమీక్ష

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని ఎండియు వాహనాదారులతో శుక్రవారం తహశీల్దారు విద్యాపతి సమావేశం అయ్యారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనాలపై ప్రజా ప్రతి నిధుల ఫొటోలు లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ఏ వాహనంపైనా ఫొటోలు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డీలర్లతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమ ంలో డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.

## బూత్ ఇన్ఛార్జులతో సమావేశం

ప్రజాశక్తి-మండపేట

మండలంలో ఏడిద సీతానగరం, కపిలేశ్వరపురం మండలంలోని టేకి గ్రామాల్లో బూత్ ఇన్ ఛార్జ్లు, కుటుంబ సాధికార సారధులు, నాయకులు, కార్యకర్తలతో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బూత్ ఇన్ ఛార్జ్ లు, కుటుంబ సాధికార సారథుల పాత్ర చాలా ముఖ్యమైందని, ప్రతీ వార్డు, గ్రామంలో 18 నుండి 25 సంవత్సరాలలోపు వయస్సు ఉండే యువకులను గుర్తించి వారికి అవగాహన కల్పించి టీడీపీకి ఓటు వేయించాలన్నారు. అలాగే నియోజ కవర్గ పరిధిలో జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులకు తగిన గౌరవం ఇచ్చి వారిని కలుపుకుని ప్రచార కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రానున్న 40 రోజులు టిడిపి-జనసేన-బిజెపి కూటమి గెలుపుకోసం కష్టించి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెను మత్స వెంకట వర్మరాజు, నంబూరి రామరాజు, దామిన వీర్రా ఘవులు, నెక్కంటి బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల


హరీష్ ను పుష్పగుచ్ఛం తో అభినందిస్తున్న పార్టీ శ్రేణులు

## గంటి హరీష్కు అభినందనలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం టిడిపి ఎంపీ అభ్యర్థిగా గంటి హరీష్ మాథూర్ శుక్రవారం ప్రకటించడంపై పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. టిడిపి ఎంపీ అభ్యర్థిగా తనను ప్రకటించడంపై ఆ పార్టీట్ల పార్లమెంట్ ఇన్చార్జ్ గంటి హరీష్ మాథూర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తన పుట్టిన రోజు నాడే టిడిపి అధినేత నారా చంద్రబాబు ఈ విధంగా ప్రకటించడం పెద్ద కానుకగా భావిస్తున్నానని తెలిపారు. తన తండ్రి, దివంగత, లోక్ సభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి ఆశయాలను కొనసాగించేందుకు దీనిని తొలి అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన అభ్యర్థిత్వంపై సహకారించిన పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## తానేలంకలో పొన్నాడ ప్రచారం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

తానేలంక గ్రామంలోని స్థానిక వైసిపి నాయకులు, కార్య కర్తల సమక్షంలో శుక్రవారం ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ అధినేత ఆదేశాల మేరకు మూడవసారి శాసన సభ్యునిగా పోటీచేస్తున్న తనపై ప్రజలు చూపిస్తున్న ప్రేమ ఆదరణ మరువలేనిదన్నారు. నియోజక వర్గ పరిధిలో అర్హులకు సంక్షే మ పథకాలు అందిం చామ న్నారు. ప్రచారంలో వైసిపి నాయకులు ఎ.చిట్టి రాజు, ఎంపిటిసి సభ్యుడు బొంతు శ్రీనివాస్తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4న అరసం జిల్లా వార్షికోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) తూర్పుగోదావరి జిల్లా ప్రథమ వార్షికోత్సవం, స్వాతంత్ర్య సమరయోధుడు, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు 18వ వర్ధంతి సందర్భంగా స్మారక పురస్కారాల కార్యక్రమం ఏప్రిల్ 4న ఆర్టిసి బస్సు కాంప్లెక్స్ సమీపంలో గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరుగుతుందని అరసం జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగే సభకు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కర్రి రామారెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు. ముఖ్యఅతిథిగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పి.గంగిరెడ్డి, విశిష్ట అతిథిగా బొల్లినేని నాగార్జునసాగర్ పాల్గొంటారని తెలిపారు. దీన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రకటనలో కోరారు. పడాల రామారావు స్మారక పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకునే వారు పడాల వీరభద్రరావు సెల్ నెంబర్ను 9493281776ను సంప్రదించాలన్నారు.

## 80 పట్టు చీరల స్వాధీనం

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

పిఠాపురం నుంచి ఉప్పాడ రోడ్డు మార్గంలో వస్తున్న కారులో 80 పట్టు చీరలు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల తనిఖీ అధికారి బుర్రా వేణుగోపాల్ తెలిపారు బిల్లులు లేకపోవడంతో చీరలు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు ధర్మవరం గ్రామంలో ముడి సరుకులు ఇచ్చి చీరలు తయారు చేయించి విక్రయించేందుకు ఉప్పాడ చీరల షాప్లకు వెళ్తూ ఉంటామని బాధితుడు కాకి చక్రధర్రావు తెలిపారు చేనేత మగ్గంపై తయారుచేసిన వాటికి ఇటువంటి బిల్లులు ఉండవని బాధితుడు తెలిపాడు.

## సత్యనారాయణ స్వామి కల్యాణం

ప్రజాశక్తి-మామిడికుదురు

మాకనపాలెం లో సత్యనారాయణ స్వామి 72వ వార్షిక దివ్య తిరు కళ్యాణ మహోత్సవం శుక్రవారం జరిగింది. మద్దాల సతీష్, కాత్యా యనీ దంపతులు కళ్యాణకర్తలు గా పాల్గొని స్వామి వారి కళ్యాణం జరిపించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. యాత్రికులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బీరువా, ప్లాస్కోలు అందజేస్తున్న నామన ఫౌండేషన్

## బీరువా, కూలింగ్ వాటర్ ఫ్లాస్కుల అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

నామన ఫౌండేషన్ సౌజన్యంతో పట్టణంలోని లూయి ఆంధుల పాఠశాలకు గార్డెజ్ బీరువా, కూలింగ్ వాటర్ ప్లాస్కోస్ శుక్రవారం అందజేశారు. నామన కృష్ణవేణి జ్ఞాపకార్థం కుమారుడు డాక్టర్ నామన వినోద్ నామన ఫౌండేషన్ ఛైర్మన్ నామన రాంబాబు బోర్డు మెంబర్స్ కలిసి 25 కూలింగ్ ప్లాస్కోస్ గార్డెజ్ బీరువా (విలువ రూ.25 వేలు) అంధుల పాఠశాల మేనేజర్ రామాయణం శ్రీనివాస్ కి బహూకరించారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బండారు రాంమోహన్ రావు, మట్ట సాయి రామారావు, మట్ట చిట్టిబాబు, దాసం సురేష్, రంకిరెడ్డి బుజ్జి, మట్ట చిన్నా, తిరుమనాధం మురళీ కృష్ణ, నామన రమేష్, నామన నానారు, నామన శ్రీనిత్ నామన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురు సున్నీ జామియా, షియా జామియా మసీదల్లో శుక్రవారం తారిఖ్ అన్వర్ రజ్వి, షబ్బర్ అలీ జైదీ రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు పెదపట్నం, మొగలికుదురు, కొమరాడ, మగటపల్లి మసీద్ల్లో నమాజ్ లు జరిగాయి సుదూరప్రాంతాలనుంచి వచ్చిన వారికి కమిటీ అధ్యక్షులు మసూద్ మొహిద్దీన్, షర్వత్ అలీ బేగ్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నమాజ్లో పాల్గొన్న ముస్లింలు

## ఎపిసిసి మీడియా సెల్ జిల్లా కోఆర్డినేటర్గా జయ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జిల్లా ఎపిసిసి మీడియా సెల్ కోఆర్డినేటర్ గా మునిపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దామిశెట్టి జయ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి ఆయనకు యామక ఉత్తర్వులు అందాయి.

దామిశెట్టి జయ

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియమించిన ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల, ఎపిసి సి మీడియా సెల్ ఛైర్మన్ డాక్టర్ కె. తులసి రెడ్డికి జయ కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ పూర్వ వైభవానికి కషి చేస్తానని తెలిపారు. జయ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల అబ్బాయి, గెడ్డం సురేష్ బాబు, జోగి అర్జునరావు, నిమ్మకాయల నాగేంద్రప్రసాద్, ఆకుల వెంకటరెడ్డి నాయుడు, దోనిపాటి విజయలక్ష్మి, చీకట్ల శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అనుమతులకు 'సువిధ యాప్'

ప్రజాశక్తి-అమలాపురం

అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి అవసరమయ్యే వాహనాలు, ఇతర అనుమతుల మంజూరుకు సువిధ యాప్ ద్వారా లేదా నేరుగా దరఖాస్తుచేసు కొనవచ్చునని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. వాహనాల అనుమతికి సంబంధించి దరఖాస్తుతో పాటు వాహన రిజిస్ట్రేషన్ వివరాలు, డ్రయివింగ్ లైసెన్సు, వాహన యజమాని పేరు, డ్రైవర్ పేరు, చిరునామా, మొబైల్ నంబరు తదితర వివరాలు జత చేయాలని తెలిపారు. వాహనం సంచరించే ప్రదేశాల వివరాలు, రూట్ మ్యాప్ తెలియ జేయాలని పేర్కొన్నారు. మోటారు వాహన తనిఖీ అధికారి నుంచి వాహనాన్ని తనిఖీ చేయించుకుని సర్టిఫికేట్ పొందాలన్నారు తాత్కాలిక ఎన్నికల కార్యాలయం ఏర్పాట్లకు అనుమతి కోసం భవన యజమాని అనుమతి లేదా అద్దె వివరాలు, ఇతర అంచనా వ్యయం తదితర వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ర్యాలీలు, రోడ్ షోలు వంటి కార్యక్రమాల అనుమతికి ప్రదేశం, రూట్ మ్యాప్, ర్యాలీలో పాల్గొనే వారి సంఖ్య, తేదీ, సమయం తదితర వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారికి తెలియజేసి అనుమతి పొందాలన్నారు. బహిరంగ సభల నిర్వహణ సమయంలో విఐపి లేదా వివిఐపిల సందర్శన సమయంలో హెలిప్యాడ్ ఏర్పాటు అనుమతి కోసం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నుంచి అను మతి కొరకు ముందుగా దరఖాస్తు చేయాలన్నారు. ఎలాంటి అనుమతి కోసమైనా కనీసం 48 గంటల ముందుగా దరఖాస్తు చేయాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రచార కార్య క్రమాలు నిర్వహించినా, వాహనా లను ప్రచారానికి వినియోగించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లుగా పరిగణించి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సువిధా యాప్ కోసం పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో సువిధా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. సువిధ యాప్ల ద్వారా మాత్రమే 19 రకాల అనుమతులు జారీ చేస్తామన్నారు. ఇంటింటి ప్రచారానికి కూడా అనుమతి ఉండాలని స్పష్టం చేశారు. ఇళ్లలో బ్యానర్లు, స్టిక్కర్లు పెట్టాలం టే, ఆ ఇంటి యజమాని నుంచి అనుమతి ఉండాలని, ప్రచారం కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన వాహనాలకు ఆర్టిఒ నుంచి ఫిట్నెస్, ప్రస్తుతం జరిగే ప్రచార ఖర్చులు పార్టీ ఖాతాలోకి వెళతాయని, నామినేషన్ వేసిన తరువాత చేసే ఖర్చు అభ్యర్థి ఖాతాలో లెక్కిస్తారని తెలిపారు.


ఓం నమో వేంకటేశాయ నమః
దేవదాయ ధర్మదాయ శాఖ

**శ్రీ బాలబాలాజీ దేవస్థానం, అప్పనపల్లి**

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

**సీల్డు టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన**

ఆర్.సి. నెం. బి5/268-3/2024, తేది: 22-03-2024

ది. 27-03-2024వ తేదీ మ॥ గం॥ 02.00లకు డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ బాలబాలాజీ దేవస్థానం నందు ఈ దిగువ ఉదహరించిన వాటికి సీల్డు టెండరు-కమ్-బహిరంగ వేలం టెండర్లు నిర్వహించబడును.

| వ.నం. | వివరములు | కాలపరిమితి | ధరావత్తు రూ. |
|---|---|---|---|
| 1. | పెండ్లి మండపములు (3వ మారు) (సీల్డు టెండరు) | 01-04-2024 నుండి 31-03-2025 వరకు | 1,00,000-00 |
| 2. | శ్రీస్వామివారికి భక్తులు సమర్పించిన బియ్యం ప్రోగుచేసుకొని తీసుకొనిపోవు హక్కునకు (సీల్డు టెండరు 3వ మారు) | అప్పగించిన తేదీనుండి 2 సం॥ల కాలపరిమితికి | 50,000-00 |
| 3. | స్టేషనరీ (సీల్డు టెండరు) (3వ మారు) | 01-04-2024 నుండి 31-03-2025 వరకు | 20,000-00 |

**షరతులు:** **1.** సీల్డు టెండరుకు దాఖలు చేయువారు రూ. 1,000/-లు చెల్లించి టెండరు షెడ్యూల్స్ కార్యాలయం పనివేళలందు ది. 23-03-2024వ తేదీన 10 గం॥ల నుండి ది. 27-03-2024 మ॥ 12.00 గం॥ వరకు పొందవచ్చును. **2.** సీల్డు టెండరు / బహిరంగ వేలం పాటలలో పాల్గొనువారు ధరావత్తును కార్యనిర్వహణాధికారి, శ్రీ బాల బాలాజీ దేవస్థానం వారి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నుండి డి.డి. తీసి టెండరుతో జత చేయవలెను. లేదా సీల్డు టెండరు / బహిరంగ వేలం పాటలలో పాల్గొనువారు నగదు రూపేణ చెల్లించి సదరు వేలం ప్రక్రియలో పాల్గొనవచ్చును. సీల్డు టెండర్లు దాఖలు చేయు ఆఖరు తేది. 27-03-2024 మ॥ 01.00 గంటల లోపు టెండరు బాక్సు నందు వేయవలెను. **3.** సీల్డు టెండర్లు అదేరోజు అనగా తేది. 27-03-2024 మ॥ 02.00 గం॥లకు దేవస్థానం కార్యాలయం నందు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. **4.** ఇతర షరతులు మరియు వివరములు కార్యాలయం పనివేళలందు ఫోన్ నెంబరు 08862-239562, 9491000720, 9652323999 ద్వారా తెలుసుకొనవచ్చును.

అప్పనపల్లి
22-03-2024

సహాయ కమిషనరు మరియు
కార్యనిర్వహణాధికారిణి



**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KAKINADA**

**O.S. No. 1168/2022**

Between :
**THE KARNATAKA BANK LTD.,**
rep. by its Branch Manager,
a banking company, Regd. under the companies Act 1913, having its Regd. Office at Mahaveer Circle, Kankanady, Mangalore and a Branch Office amongst other Branches at Kakinada, Rep. by its Branch Manager, Kakinada. ...Plaintiff
and
**1) CHEKURI KASI VISWESWARA RAO & ANOTHER** ...Defendants
To, Defendant - 1:
**Chekuri Kasi Visweswara Rao,**
S/o. (Late) Ch. Padharaju, Business, D.No. 1-14-02A, Gopal Nagar, Yanam, Pondicherry State.

పై నెంబర్ దావా యందు ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 26-04-2024 సం॥తేదీకి** వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం //

**వేమూరి చంద్రమౌళి**
వాది తరపు న్యాయవాది
డో.నెం. 67-7-4/7ఎ, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, అశోక్ నగర్, కాకినాడ - 3,
ఫోన్: 0884-2343562, 9849545912



**మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**

**G.O.P. No.94/2023**

Between:
**పిటిషనర్లు: 1) గంగాపాత్రుని లోవసాయిశ్రీ**
**2) గంగాపాత్రుని వీరలోకేష్**

1, 2 పిటిషనర్లు మైనర్లు అయినందున గార్డియను తల్లి గంగాపాత్రుని సునీత, W/o. లేటు దుర్గా ప్రసాద్, డో.నెం.45-19/1, ఉప్పువారి వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా
మరియు
**రెస్పాండెంట్లు:** Nill

పై నెంబరు కేసులో ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో 1వ మరియు 2వ పిటిషనర్లకు గల 2/3వ వంతు వాటా ఆస్తిని క్రయపర్చి, సదరు ఆస్థి పైన 1, 2 పిటిషనర్లు యొక్క తండ్రిగారయిన గంగాపాత్రుని దుర్గా ప్రసాద్ గారు కాకినాడ కోపరేటివ్ బిల్డింగు సొసైటీ లిమిటెడ్ వద్ద సదరు ఆస్థిపైన చేసిన తనఖా బాకీని తీర్చివేసి, మిగిలిన క్రియ ప్రతిఫలం సొమ్మును సదరు 1, 2 పిటిషనర్లు యొక్క అభివృద్ధి నిమిత్తం ఖర్చు చేయుటకు సదరు 1, 2 పిటిషనర్లు యొక్క తల్లి మరియు గార్డియన్ అయిన గంగాపాత్రుని సునీత గారికి పర్మిషను యిప్పించమని దాఖలుచేసిన పై నెంబరు కేసులో ఎవరికైననూ అభ్యంతరములు వున్న యెడల పై కోర్టువారి ఎదుట ది.**02-04-2024**వ సం॥రం తేదీన పగలు గం॥ **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

**SCHEDULE:** Madras Terraced building with Ground and First Floor alongwith site in an extent of 126 sq.yds. or 105.84 sq.mtrs. in D.No.33-5-26 in assessment NO.1060007138, T.S. No.497, Ward No.14, Block No.33, Near Market, Kancharlavari Street, previously Kakinada Municipal area, presently Kakinada Municipal Corporation area, Kakinada Registry, Kakinada Urban Mandal, previously East Godavari District, presently Kakinada District within the following boundaries:
**East:** 81' or 24.62 meters - Propertyof Bhimala Satya Padma, **West:** 81' or 24.62 meters - Property of Sunkara Ramarao, **North:** 14' or 4.25 meters - Property of Repaka .Sarvesh Kumar, **South:** 14' or 4.25 meters - Municipal Road.

In the above boundareis an extent of 126 sq.yrds. out of it undevided 70 sq.yrds with proportionate share in ground and first floor in the building D.No.33-5-26 with all electric fittings, meter deposits, water ways, common ways with all easementary rights etc.

కాకినాడ
ది.15-03-2024

**అల్తాఫ్ మహమ్మద్**
పిటిషనర్లు తరపు అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848047860